# అరణ్యాజ్వాల

కాశీభట్ల వేణుగోపాల్

మిణుగురుల్ని సంబరపడ్తో చూస్తో వాటిని చేత్తో అందుకోవాలనే బాల్యచేష్టతో ఆ చీకట్లో...

అందుకోలేని మౌనఘోష... నాకే శ్రుతం...

చీకటి పరిమళాన్ని పీల్చాలన్పించినప్పుడు... ఒక్కమాటుగా పడమటి ఆకాశాన్ని పగలగొడ్తూ మహోత్తేజ... శతకోటి సూర్యప్రభల ప్రోదిని విచ్చుకుని...

ఆ చీకటి పరిమళాల్ని వెల్తురు కిరణాల చీపురుతో ఒక్క క్షణాన చిమ్మేస్తుంది...

మళ్లీ మిగిలిపోయిన చీకటి... వదిలిపోయిన పరిమళాల్ని సంతరించుకోడానికి యింకో యుగమేమో!

జీవన లక్ష్యాలనలక్ష్యం చేస్తూ... విధ్వంసాన్ని మనసారా కావలించుకునే కాక్‌త్యూ (cocteau) కదిలేబొమ్మలా... కథలా... కవితలా...

కాళిదాసు స్వప్నంలా...

జయదేవుని ప్రేమావేశదుఃఖ మధు గీతంలా...

ఒక్కడినై

ఏకాంతంలో...

నా శూన్యంతో...

నా మోహంతో...

నా విపరీత కామంతో...

విచక్షణారాహిత్యంతో...

కుములుతూ...

దుఃఖంతో...

ఆశతో... అలా... అలా...

** ** **

"హెలో!"

నా చీకటి కుహరపు వెలుతురు ద్వారంలో ప్రవల్లిక

ఎంత వెలుగో!

నా యింటినిండా...

మదినిండా...

మస్తిష్కంనిండా...

'ప్రవీ' నా మనసులో, ఏకాంతంలో, కోరికలో, కామంలో, మోహంలో, కాంక్షలో...

"హెలో ప్రవల్లికా! రా! రా! నువ్విలాంటి పేరెందుకు పెట్టుకున్నావో గానీ నిన్ను పిలవడం చాలా కష్టంరా! కమాన్... కమాన్"

నడచి వస్తూన్న స్త్రీత్వం..

ఆమె వెంట ఆ పసిడి వొంటినంటిన... జవ్వాదీ పరిమళం...

రేగిన ఆ రాగిరంగు కురుల ఇరుకుల్లో చిక్కుబడి ఉక్కిరి బిక్కిరై తన్నుకుంటూన్న సాంబ్రాణీ ధూపాల మధుతత్త్వం...

వచ్చి దాదాపు నన్నానుకుని కూచుంది...

సోఫాతో పాటు నా మనస్సూ మూలిగింది.

"ఏమిటీ హీరోలా తయారైయ్యారూ... ఈ వయసులో కూడా ఎంత బావున్నారో..."

ఆ బాదాం కళ్లతో నా వంటినిండా ఆప్యాయంగా తడుముతో...

ఒళ్లంతా వేల గాయాలైయినై

"కమాన్... డోన్ట్ బీ సిల్లీ... చెప్పు ఏమిటిలా?' లోపలంతా పరవశమే...


"ఆఫీస్నించీ వెళ్తూ వెళ్తూంటే నాకు తెలీకుండా స్కూటరిలా తిరిగేసింది...

మరి యిక్కడ యింత పెద్ద మ్యాగ్నెట్టుంది కదా... దానికి గెడ్డం కూడా వుంది లెండి"

విరగబడి నవ్వుతోంది...

నా ఇల్లంతా తన నవ్వులే...

వేలమంది



వియచ్చరలు స్వర్గమ్మీదలిగి వాళ్ల కాళ్లమువ్వల్ని తీసేసి గురిచూసి నా ఇంట్లోకి విసిరేసినట్టు...

ప్రవల్లిక నవ్వులు...

మనసూ శరీరమూ రెపరెపలాడ సాగాయి. లేచి ఆమెకు దూరంగా వెళ్లి టేబిల్మీద చదువుతూ చదువుతూ ఆపేసిన R.L. ఫ్రాస్ట్ రచన 'బాడుగ మనిషి చావు' ను మూసేసి గట్టిగా గుండెల్నిండా వూపిరి పీల్చుకున్నాను.

నిజంగా నేనీమెకు దూరంగా వెళ్లగలనా?

ఎక్కడికని?

ఎంత దూరమని?

అనునిత్యం ఈమె బొమ్మని కళ్లలో పెట్టుకుని...

జాగృతిలో సుషుప్తిలో కూడా ఈమెను మస్తిష్కంలో వుంచుకుని... ఎక్కడికి?

ఎక్కడికని పారిపోను ఈమెనించీ దూరంగా...

నిజమే నానించీ నేను పారిపోలేను కదా?

వెనుతిరిగి టేబిల్కానుకుని చేతులు కట్టుకుని మళ్లీ అడిగా

"చెప్పూ... ఏదేనా ప్రత్యేకం వుందా... నిజంగా వూరికేనా... అలా వచ్చావా?"

లేచి నించుంది

చున్నీ జారింది

కళ్లు తిప్పుకున్నా... మనసు తిప్పుకోలేను నాకు తెలుసు...

సర్దుకుని నా వేపు కదిలింది...

పొగలాగా...

చల్లటి పొగమంచులాగా...

ఎత్తైన శిఖరమ్మీది రాస్తాలో వెళ్తోంటే కమ్మేసే చినుకుల మేఘంలా నా వేపు వచ్చి రెండు చేతులూ చాచి...

"నాకు కంగ్రాట్స్ చెప్పండి" అంది

"ఏమిటీ విశేషం... అనుకున్నా అప్పుడే అనుకున్నా ఏమో వుందనీ చెప్పు చెప్పు చెప్పూ"

"నాకు సెక్షన్ ఇన్చార్జ్గా ఓ మెట్టెక్కే అవకాశం వచ్చింది"

ఆ రెండు చేతులూ

మందారాల చేతులు

మఖ్మల్ చేతులు

మన్మథ బాణాలైదూ కలిసి మొలిచిన చేతులు

ఆ చేతుల్ని మెత్తగా నా రెండు చేతుల్నిండా పట్టుకుని మృదువుగా అన్నా...

"కంగ్రాట్స్ మైడియర్... కంగ్రాట్స్... హార్టీ కంగ్రాట్స్"

"ముందు మీకే చెబుతున్నా... వెళ్లనా మరి... త్వరగా వెళ్లి పాపని క్రెష్నించీ తీసుకుని ఇంటికెళ్లాలి... సండే మీకో పెద్ద ట్రీట్ యిస్తా బబై"

తను వెళ్లిపోయింది...

తను వదలి వెళ్లిన జవ్వాది... సాంబ్రాణీ... స్త్రీ పరిమళాలు నా ఇంటినిండా



చొరవగా నా పక్కన కూచుని వంగి నా ఒళ్లో వున్న పుస్తకాన్ని లాక్కుని మూసేసి భుజమ్మీద చెయ్యేసి "మాట్లాడ్రేం?" అంది ఆమె తనూ గంధం... జవ్వాది... సాంబ్రాణీ మూకుమ్మడిగా నాపై దాడి చేసి నా హత్యాయత్నం చేస్తున్నాయి... కళ్లు గట్టిగా మూసుకుని తల సోఫామీదకి వెనక్కి వాల్చా...

** ** **

ఈ ఏభై ఏళ్ల ప్రాయాన యిది తగునా?

ఇది నీతి బాహ్యమైందా?

అసాంఘికమైందా?

ఏది నీతి?

ఏది సాంఘికం?

ఈ కట్టుబాట్లెవరేర్పరచారు... మనిషేగా... ఒక్కో కట్టుబాటూ నీతీ... సాంఘిక న్యాయం తరతరాలకీ మారుతూ వస్తూ... ఒకప్పటి అవినీతి తర్వాత నీతిగానూ ఒకప్పటి సాంఘిక న్యాయం తర్వాత మరోవిధంగానూ నిరంతరం పరిణామం చెందుతున్న నిలకడలేని నైరూప్య గుణాల మీద మనిషెందుకాధారపడుతున్నాడు...?

కానీ లోలోపల వాడి మనసు వాడికి తోచిన నీతీ నియమాల్ని సాంఘికతల్ని వాడిదైన లోకాన్ని ఏర్పరుచుకుంటోంది కదా... కొండకచో ఆటవికంగానూ...

మనిషిగా నాకు నేను కట్టుకున్న గోడ కూల్చుకోడానికెంత యిబ్బంది పడుతున్నానూ?

ఎంత యాతన పడుతున్నానూ...

నవ్వొస్తోంది...

ఇన్నేళ్లూ నేను తెచ్చిపెట్టుకున్న పెద్దరికం ప్రవల్లిక ముందు మాయమవుతోంది

ఎందుకని?

తన ముందు చిన్నపిల్లాళ్లా ప్రవర్తిస్తున్నానెందుకూ?

ప్రవర్తిస్తున్నానా? ప్రవర్తిస్తున్నట్టు... చిన్న పిల్లాళ్లా నటిస్తున్నానా?

ఫాన ఈఫ్ (faux - naif)

అవునవును పిల్లాళ్లా నటిస్తున్నా.

ప్రవల్లికకు పెళ్లైంది...

తన వయస్సు దాదాపు నా వయస్సులో సగం...

తనకో దర్జా అయిన భర్త వున్నాడు... ముద్దులొలికే బిడ్డ వుంది...

అలాంటి ప్రవల్లికను నే కోరడాన్ని సంఘం వప్పుకోదు... న్యాయం వప్పుకోదు

చట్టం వప్పుకోదు... అనైతికం అంటారు...

కానీ అసలు ప్రవల్లిక వప్పుకుంటుందా?

పోనీ 'రహస్యంగా' అయితే...

ఆ 'రహస్యం' ఎంత?

మన పురాణాలను భక్తితో వ్యాసపీఠమ్మీదుంచుకుని చదివేవాళ్లకి...

కృష్ణుడికి గుళ్లు కట్టి కొబ్బరికాయలు కొట్టి ఆరతులిచ్చి ఆరాధించేవాళ్లకి...

ఎవరేనా అదే కృష్ణుడిలా ప్రవర్తిస్తే సహించరెందుకో...

ఒకతి దగ్గరకొస్తానని యింకొకతి దగ్గరికెళ్తాడు... అది కాకపోతే యింకొకత్తి...

అన్నమయ్య అచ్చ తెనుగులో వెంకటయ్య కామక్రీడల్ని, అదీ వేలాదిమందితో పదాల్లో పలు పలు తెరగుల వర్ణించాడే!

జయదేవుడో?! అవన్నీ 'భక్తి'గీతాలెలా అయ్యాయి వీళ్లకి

అందగాడూ, రాజూ, యోధ, దేముడు కూడా అయినవాడికి అవినీతేమిటి నీతేమిటి ఏమి చేసినా చెల్లుబాటే

ఛ...ఛ...ఛ ఆలోచనలేమిటిలా సాగుతున్నాయి

అయ్ మస్ట్ కీపవే ఫ్రం దిస్ గాల్

దేహం చుట్టూ మనస్సు చుట్టూ వంటరితనం అరణ్యజ్వాలలా కమ్ముకుంటోంది...

బైటా లోపలా చీకట్లు

చిన్నగా లేచి కాంతికోసం మీటనొక్కా

పల్చటి వెన్నెల నీలికాంతి గదినిండా పరుచుకుంది...

గోడమీది మిథ్యాకాలం తొమ్మిదిసార్లు తన్నుకుంది

"అయ్గారూ క్యారియర్ వడ్డించేదా?" పనమ్మాయి.

"గదిలో టేబిల్మీద పెట్టేసి నువ్వెళ్లిపో నేతర్వాత భోంచేస్తా" ఆ



## అలకపాన్పు

"హలో మామగారూ! మా ఊరికి ఎప్పుడు వస్తున్నారు?" అని అడిగాడు రమేష్.

"ఇప్పుడే బయల్దేరుతున్నాం అల్లుడుగారూ! రేపు ఉదయానికి మీ ఇంటి గుమ్మంలో ఉంటాం" అన్నాడు సోమయ్య.

"చాలా సంతోషం మామగారూ" అంటూ ఫోన్ పెట్టేసి పడుకున్నాడు.

గేదె అరుపు వినిపించడంతో మెలకువ వచ్చింది రమేష్‌కు. తలుపు తీసుకొని బయటకు వెళ్ళాడు. గుమ్మంలో గేదె ఉంది. పక్కనే సోమయ్య నిల్చొని వున్నాడు.

"అదేమిటి మామగారూ! అలకపాన్పు పై స్కూటర్ ఇస్తానని చెప్పి, గేదెను తీసుకువచ్చారు."

"బాగా ఆలోచించావయ్యా! స్కూటర్ అయితే రోజుకు లీటరు పెట్రోలు తాగుతుంది. అదే గేదె అయితే లీటరు పాలు ఇస్తుంది కదా!"

అమ్మాయి క్యారియర్ టేబిల్మీదపెట్టి తలుపు చేరవేసి నిశ్శబ్దంగా వెళ్లిపోయింది.

అసహనంగా వుంది...అసహాయంగావుంది...

నాకేమిటో కావాలో అన్నది స్పష్టాస్పష్టంగా మసగ్గా వుంది

** ** **

షెల్ఫ్‌లోంచీ స్ఫటికపు పారదర్శకత్వంలోంచీ మరీ పారదర్శకత్వంతో వున్న వోడ్కా తీసా...

పల్చగా మృదువుగా కుత్తుక నుత్తరిస్తోంది కాదంబరి...

తల కాగిపోతోంది... లోపలికి చేరిన ద్రావకం ఆవిరై అలవోకగా మెదడు పొరల మధ్య చేరి చెలరేగిపోతోంది...

ప్రవల్లిక... ప్ర...వ...ల్లి...క

నిగూఢమైన అర్థం గల కావ్యం...

ఎన్ని పేజీల కావ్యానివి నువ్వు ప్రవల్లికా

ఒక్కో పేజీకి ఎన్నెన్ని అక్షరాలు...

అక్షరమక్షరానికీ మధ్య అంతరంలో నాకర్థంకానిదెంత?

మూసుకున్న కళ్లు... పొగలాగ ప్రవల్లిక...

పొగలు పొగలు... సెగలు...

కాగితం చుట్టలో కాలిపోతోన్న 'కినికినిక్'లాగా... పొగలు

ప్రాంకిన్సెన్స్ కాలుతున్న బుడ్డీలా నాతల...

పొగలాలోచనలు...దిగులు పొగలాలోచనలు

చర్చీలో ఫాదరీ చేతిలో వూగే మొండెంలేని సెన్సర్ తల... నా తలే... లోపల కాలే నిప్పులమీంచీ రేగే పొగలాలోచన్లు...

మత్తుగా కళ్లు తెరిచా...

ఎదురు గోడమీద నాలుగూ ఆరు సైజులో మడోనా చంకలో పల్లా మడతల్లో బ్యాంబినో...

రక్షకుడా! కళ్లు మూసి మళ్లీ తెరిచా...

పాపనెత్తుకున్న ప్రవల్లికా? మడోనానా?

ఎవరు సాంబ్రాణీ పొగలు రేపుతున్నారు?

అదుగో జవ్వాదీ పరిమళం కూడా...

మగత... రకరకాల చిత్రాలు ఒకదానిమీదింకొకటిగా...

నే కల్పించుకున్న సుషుప్తి...

** ** **

విశ్వ రహస్య కాంతి రజస్సు శూన్య హస్తాల్తో చల్లుతూ ఆకాశాన్ని నిర్నిద్రగా దున్నే కిరణం వేయిగా చిట్లుతూ... తెలవారింది...

నైమిత్తికాలకోసం సిద్ధమైపోయా...

రెండ్రోజులు గడిచాయి...

ఆదివారం ఉదయాన్నే ఫోన్చేసింది ప్రవల్లిక... మధ్యాహ్నం తన ఇంట్లోనే తను ప్రామిస్ చేసిన ట్రీట్ యిస్తున్నానని రమ్మని...

అతనుండగా వెళ్లడం నాకు చాలా యిబ్బంది...

చాలా జరూరు పనుందీ రాలేను వీలవుతే సాయంత్రం 'మూన్‌లైట్'లో కలుద్దాం అన్చెప్పేసా... ఏమీ మాట్లాడకుండా పెట్టేసింది.

అసహసం... చీకాకు... తలారా స్నానం చేసి తెల్లటి లాల్చీ పైజామాల్లోకి మారి మనసును ప్రశాంతం చేసుకోడానికి కాదంబరి ఆసరా తీసుకుని రిలాక్స్ అవుతూండగా పదకొండున్నరా ఆ ప్రాంతంలో ప్రత్యక్షమైంది ప్రవల్లిక.

మరూన్ చుడీదార్‌లో పాలూమీగడా పసుపూ గంధం కల్సిన మేనిఛాయతో అవే ఆర్ద్రంగా చూసే బాదాం కళ్లతో... నా వాకిట్లో

నన్ను చూసి అల్లరిగా ఓ వెన్నెల నవ్వు నవ్వింది.

నా చేతుల్లో ఫ్రాస్ట్ 'బాడుగ మనిషి చావు' పక్కన చషకం రెంటినీ కలిపి చూసి మళ్లీ విడిగా నన్ను చూసి

"ఇదేనా జరూరు పనీ? ఇంటికి రాడం యిబ్బందని చెప్పొచ్చుగా ఆఁ?" కొద్దిగా సీరియస్గా అంది

దొరికిపోయిన దొంగలాగా చిన్న మనక నవ్వు నవ్వి మౌనంగా వుండిపోయా...

చొరవగా నాపక్కన కూచుని వంగి నా ఒళ్లో వున్న పుస్తకాన్ని లాక్కుని మూసేసి భుజమ్మీద చెయ్యేసి "మాట్లాడేం?" అంది

ఆమె తనూ గంధం... జవ్వాది...

సాంబ్రాణీ మూకుమ్మడిగా నాపై దాడి చేసి నా హత్యాయత్నం చేస్తున్నాయి...

కళ్లు గట్టిగా మూసుకుని తల సోఫామీదకి వెనక్కి వాల్చా...

"ఏమిటీ ఏమైందీ ఒంట్లో బావుండలేదా?" అంటూ దాదాపు నా మీదకి ఒరిగి నా తల మీదో చేయి నుదుటిమీదో చేయి వేసింది...

నా హత్య పూర్తైపోయింది.

ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసం శబ్దం నా చెవిలో సముద్రపు హోరులా...

నా శరీరం అన్నింటినీ జయించేసింది...

ఒక్క ఉదుటున తనవేపు తిరిగి రెండు చేతుల్తోటీ ఆమెను పెనవేసుకొని... ఆమె నుదుటినీ కళ్లనీ బుగ్గల్నీ పెదాల్నీ ఆవేశంతో ముద్దాడాను... ఆమె ప్రతిఘటించలేదు... నేనూ యిక దూరం వెళ్లలేదు...

ఆమె సున్నితంగా నా నించీ విడివడి లేచి నుంచుంది. నేను కళ్లు మూసుకు కూచుండిపోయా... కొన్ని క్షణాల్ని కాలం మింగేసింది... కొద్దిసేపటికి తను రెండు చేతుల్తోటీ నా ముఖాన్ని పట్టుకుని

"చూడండీ! యిది తప్పు... నీతిబాహ్యమూ... అసాంఘికమూ లాంటి మాటలు మాట్లాడను... ఇప్పుడు మీరు చేసిన ఈ పని వల్ల మీకు ఆనందం సుఖం లాంటి అనుభూతులు కలిగిండవచ్చు. కానీ ఒక్క సంగతి ఆలోచించారా? నాకూ అలాంటి అనుభూతి కలగాలి కదా? ఆ అనుభూతికి నేనూ హక్కుదారిని కావాలికదా?ఒక్కరే అనుభవిస్తే దాన్నేమంటారో మీకు ప్రత్యేకం చెప్పనవసరం లేదనుకుంటాను... మీరంటే భక్తీ, గౌరవం, అభిమానం, ఆప్యాయత వున్నె నాకు... ఇప్పుడు జరిగింది మరిచిపొండి... నేవెళ్లి ఓ ఉత్తరం రాస్తాను చదవండి. బాధపడకండి బబై..."

మలయమారుతంలా వెళ్లిపోయింది ప్రవల్లిక...

** ** **

ఉత్తరం... అతి చిన్న ఉత్తరం కొరియర్ ద్వారా పంపించింది ప్రవల్లిక...

వణకే చేతుల్తో ఉత్తరాన్ని తెరిచా...

అందమైన గుండ్రటి దస్తూరీతో నల్లటి సిరా తెల్లటి కాగితమ్మీద...

**"మీకు, నమస్తే**

**దేవుడి గుడికి అందరం వెళ్తాం, పూజిస్తాం. ఆయన అనుగ్రహించి ఒకటో రెండో వరాలివ్వొచ్చు. 'నన్నే ఇస్తున్నాను తీసుకో' అంటే మాత్రం భయపడతాం. కొండంత దేవుణ్ణి భక్తితో కొలవగలంగానీ, రక్తితో రమ్మనలేం... ఆయనంతట ఆయనే వచ్చినా భరించలేం... ఇదంతా ఎందుకో మీకర్థమవుతుందని నాకు తెలుసు... బాధమాత్రం పడకండి**

**ఉంటానేం**

**ప్రవల్లిక"**

చేతిలో ఆ ఉత్తరాన్ని పట్టుకుని ఎంతసేపలా వుండిపోయానో నాకే తెలియదు...

చీకట్లు ముసురుకుంటున్నాయి... సెల్ రింగైంది... చూసా... తనే... కట్ చేసా...

టెరేస్ మీద కొచ్చా. చేతులు కట్టుకుని నుంచున్నా...

నా గుండెల్లో వున్న 'ప్రవల్లిక' నెమనెమ్మదిగా మెట్లు దిగుతూ దిగుతూ నాలోంచీ వెలుపలికొచ్చి నా ముందునుంచుంది...

నన్ను మాటు నిలువెల్లా చూసి నవ్వి వెనుతిరిగి నడవసాగింది...

అలా అలా నడుస్తూ నడుస్తూ దిగంతాల వేపు వెళ్లి కనుమరుగైపోయింది...

ఒక అవ్యక్త శూన్యం మిగిలిపోయింది

నా చుట్టూతా శూన్యం... దిగంతాల వరకూ ఎవ్వరూ ఏమీలేని శూన్యం... కానీ సుదూర తీరాన ఓ ఎర్రటి కాంతి మెరిసింది... చిన చిన్నగా అది నావేపు పెరుగుతూ రాసాగింది... నాకు తెలిసిపోయింది అది దేనికాంతో...

అది నా మనస్సునూ... నా శరీరాన్నీ దహించి వేయడానికి నన్ను కమ్ముకొస్తున్న వంటరితనపు ఏకాంతపు అరణ్య జ్వాల.

●